ఘనంగా ఉగాది వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది వేడులకను మంగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచుల సమ్మేళనం పచ్చడి పంపిణీ చేసుకుంటూ ప్రత్యేక వంటకాలను ఆరగించారు. అనంతరం పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. కొత్త సంవత్సరంలో వివిధ రాశులవారి అదాయవ్యయాలు, శుభ ఫలితాలు, ఇతర విషయాలను వివరించారు. చిన్నారులకు పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. అక్కడక్కడ కవిసమ్మేళనం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఉగాది రోజున బోనాలతో పాటు పట్నాలు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. అనంతరం దేవుళ్లకు నైవేద్యం సమర్పించారు. ఉగాది వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


రామగిరి: పంచాంగం వినిపిస్తున్న ఆలయ అర్చకుడు వేణుగోపాలాచార్యులు


కల్వశ్రీరాంపూర్‌లో వివిధ రాశుల ఫలాలు, ఆదాయవ్యయాలు చెబుతున్న పురోహితుడు


రామగిరి:ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ఉగాది వేడుకలలో పాల్గొన్న ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు


పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ



పెద్దపల్లి జెండాకూడలిలో ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు


రామగుండం: తబితా ఆశ్రమంలో ఉగాది వేడుకలు


జ్యోతినగర్: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న కందుల సంధ్యారాణి, హిందూవాహిని కార్యకర్తలు


మంథని: లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో జాతకం తెలుసుకుంటున్న భక్తులు


జూలపల్లి: కుమ్మరికుంట గ్రామంలోని రామాలయంలో పంచాంగ శ్రవణం


పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి కట్టమైసమ్మ ఆలయం వద్ద పచ్చడి పంపిణీ


గోదావరిఖనిటౌన్: పండితుడు వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

క్లుప్తంగా

మైనర్లకు వాహనాలివ్వొద్దు

గోదావరిఖని: వేసవి సెలవుల్లో మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు పలు సూచనలు చేశారు. హెల్మెట్ లేకుండా, ర్యాష్‌గా డ్రైవింగ్, రాంగ్‌రూట్, త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదైయ్యాయన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 15 రోజుల పాటుస్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

చలివేంద్రం ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తాలో ఆర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. ఎండలు తీవ్రత దృష్ట్యా ప్రయాణికులు, స్థానికుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సంస్థ అధ్యక్షురాలు విజయ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత


నగదు, నిత్యావసరాలు అందిస్తున్న సభ్యులు

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణనగర్‌కు చెందిన చిన్నారి మహావీర్‌సింగ్ చౌహన్‌కు మంగళవారం లయన్స్ క్లబ్ సభ్యులు రూ.9,500, సింగరేణి ఉద్యోగులు బెల్లం జ్యోతిశ్రీనివాస్ దంపతులు రూ.3,000, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇటీవల కుక్కలదాడిలో మహావీర్ సింగ్ చౌహన్ తీవ్రంగా గాయపడ్డాడు. వారి ఆర్థిక పరిస్థితిని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించారు. సభ్యులందరు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముల్కూరి శ్రీనివాస్, కొంక పోచం, మేకల మారుతి, కళాదర్ రెడ్డి, తీగల శ్రీదర్, పున్నం మధుకర్ రెడ్డి, ఊయ్యాల కుమార్‌స్వామి,సిద్దం మురళి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న బోనాలు


పెద్దపల్లిరూరల్: నెత్తిన బోనంతో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మహిళలు


సుల్తానాబాద్: గౌడసంఘం నాయకుల పూజలు


సుల్తానాబాద్: సుగ్లాంపల్లిలో

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో మల్లన్నకు బోనమెత్తారు. గ్రామంలోని మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి చేరుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు వేడుకల్లో పాల్గొని బోనమెత్తారు. అనంతరం మల్లికార్జునస్వామికి పూజలు చేశారు. గ్రామపెద్దలు ఎమ్మెల్యేను సత్కరించారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి సుగ్లాంపల్లిలో మంగళవారం మల్లన్న బోనాలు నిర్వహించారు. ఏటా ఉగాది రోజున బోనాలతో పాటు పట్నాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. డప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో భక్తులు మల్లన్న ఆలయానికి చేరుకున్నారు. అనంతరం మల్లన్నకు నైవేద్యం సమర్పించారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల ఎల్లమ్మ ఆలయంలో గీత కార్మికులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోఏఎంసీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్, యువత పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం ఎస్సీలు పోచమ్మ బోనాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, పిల్లపాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, ఎంపీటీసీ మాదాసు సువర్ణ, నాయకులు మునీర్, తాండ్ర కృష్ణ, సురేశ్, కులపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం శిఖరం మంగళవారం పునఃప్రతిష్ఠించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవులు ఎదగాలి


సత్కరిస్తున్న ట్రస్ట్ నాయకులు

పెద్దపల్లిరూరల్: యాదవులు అన్నిరంగాల్లో ఎదగాలని యాదవ సంఘ రాష్ట్ర నాయకులు రాజేందర్, రమేశ్ అన్నారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో యాదవచారిటబుల్ ట్రస్టు కార్యకాలాపాలు చురుకుగా సాగుతున్నాయని ప్రశంసించారు. సొంత భవనం నిర్మించే పనులను త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం, నాయకుడు మారం తిరుపతి తెలిపారు. చారిటబుల్ ట్రస్టులో సభ్యత్వనమోదుకు ముందుకు రావాలని కోరారు. కాగా, ఉగాది సందర్భంగా అర్చకుడు కొండపాక శ్రీనివాసాచార్యులు పంచాంగ శ్రవణం గావించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ చూపిన వారిని సన్మానించారు. రియల్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెగడ రమేశ్‌యాదవ్, ఓదెల జెడ్పీటీసీ గంట రాములు, ఓదెలు యాదవ్, భాస్కర్ పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై యువకుడు హల్‌చల్



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామ శివారులోని ఎన్టీపీసీకి వెళ్లే బొగ్గు రైలు ట్రాక్‌పై ఓ యువకుడు మంగళవారం రాత్రి హల్‌చల్ చేశాడు. గోదావరిఖని టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. కేకే నగర్‌కు చెందిన ఓ యువకుడు రైల్వే ట్రాక్‌పైకి చేరుకుని రైలు కిందపడి చనిపోతనంటూ అరిచాడు. స్థానికులు చేరుకుని అరవడంతో అటుగా వస్తున్న బొగ్గురైలు లోకోపైలెట్ గమనించి రైలు ఆపాడు. దాదాపు 15 నిమిసాల సేపు రైలును ఆపినట్లు పేర్కొన్నారు. సదరు యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ చేసి ఇంటికి పంపినట్లు తెలిపారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న నాయకులు

మంథని: మంథనిలో ఎన్‌ఎస్‌యూఐ 54 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మంగళవారం మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో రాష్ట్ర కార్యదర్శి నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ ఉగాది పచ్చడి, బూరెలను అందించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్,టిపిసీసీ ఎలక్షన్ కమీషన్ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు శశిభూషణ్ కాచే, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, నాయకులు పెంటరి రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

అవార్డు అందుకున్న జెడ్పీటీసీ శారద


జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కుమార్ యాదవ్ దంపతులను సన్మానించిన నిర్వాహకులు

రామగిరి: అఖిల భారత యాదవ మహాసభ, చార్టిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారదకు మంగళవారం అవార్డు అందుకున్నారు. ట్రస్ట్ ద్వారా వివిధ రంగాల్లో సేవాలందిస్తున్న యాదవులకు ఉగాది పండుగను పురస్కరిచుకొని అవార్డులు ఇస్తుండగా ఈ ఏడాది రాజకీయ రంగంలో శారదను ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శారదకుమార్ యాదవ్ దంపతులను సన్మానించి అవార్డు అందజేశారు. గతంలో సర్పంచ్‌గా, ప్రస్తుతం జెడ్పీటీసీగా ప్రజలకు సేవలందిస్తున్నందుకు అవార్డుకు ఎంపికచేశామని నిర్వాహకులు తెలిపారు.

హనుమాన్ దీక్షాపరుల ఆధ్వర్యంలో సన్మానం


ఓదేలును సన్మానిస్తున్న హనుమాన్ దీక్షా పరులు

రామగిరి: మండలంలోని నాగెపల్లి మాజీ సర్పంచ్ కొండవేన ఓదేలును గ్రామానికి చెందిన హనుమాన్ దీక్షాపరులు మంగళవారం సన్మానించారు. బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ ఉత్తమ సర్పంచ్‌గా ఓదేలు ఉగాది పురస్కారం అవార్డు అందుకున్న సందర్భంగా శాలువా, మెమెంటోలతో సత్కరించారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత మరెన్నో పదువులు, అవార్డులుపొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనిల్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మహేశ్, శంకర్, క్రాంతి, రఘు, కొండవేన ప్రభాకర్, వేగోలపు రంజిత్, కొండవేన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని జమా మసీదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు మంగళవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.